వివాహానికి రావాలని ఆహ్వానం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి దంపతులు గురువారం కలిసి తమ కుమారుడి వివాహానికి రావాలని ఆహ్వానించి పెండ్లి పత్రికను అందజేశారు. అలాగే సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డిలను కూడా కలిసి ఆహానించినట్లు తెలిపారు.

– అంబర్‌పేట, మార్చి 20

మహిళా దినోత్సవం

ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆసిఫ్‌నగర్ దత్తాత్రేయ కాలనీ కమిటీహాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్టీఐ అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, యోగా ట్రైనర్ అను ప్రసాద్, అనిల్ కుమార్, మహిళా అధ్యక్షురాలు దాస తారకేశ్వరినేత, హేమంత్, హరిఓంగౌడ్, కరుణాకర్, శృతి, శైలజ పాల్గొన్నారు

– మెహిదీపట్నం, మార్చి 20

మైనారిటీ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ప్రారంభం

శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా

అబిడ్స్, మార్చి 20: తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ మహిళల అభ్యున్నతికి కట్టుబడి ఉందని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ ఉబేదుల్లా కొత్వాల్ అన్నారు. ఏసీగార్డ్స్‌లో మైనార్టీ మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ బ్యూటిషన్, టైలరింగ్, మెహందీ, డిజైనింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి ఈ శిక్షణ దోహద పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా గతంలో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రాంతీయ కార్యాలయం జనరల్ మేనేజర్, హైదరాబాద్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

జియాగూడ కమేలాను ఆధునీకరించాలి

- కమేలాపై ఆధారపడి ఐదువేల కుటుంబాలు జీవనం
- ప్రభుత్వం పట్టించుకోవాలని వేడుకోలు

జియాగూడ కమేలాలో మాట్లాడుతున్న మండీదారులు

మెహదీపట్నం, మార్చి 20 : జియాగూడ కమేలాను ఆధునీకరించాలని మండీ దారులు అన్నారు. కమేలాపై ఐదువేల కుటుంబాలు ఆధారపడి బ్రతుకుతున్నాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో జీహెచ్‌ంసీ వెటర్నరీ డిపార్ట్‌మెంట్ వారు నోటీసులు ఇచ్చి కమేలాలో ఎలాంటి వృత్తి పనులు జరగకూడదని పేద ప్రజలను భయ భ్రాంతులకు గురి చేశారని, దీనిపై వెంటనే సీఐటీయూ చర్మకారి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టడంతో అధికారులు వెనక్కి తగ్గారని అన్నారు. కమిషనర్ కూడా పేద వృత్తిదారుల పట్ల సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తనవంతు కృషిగా ప్రభుత్వంతో మాట్లాడి ఆధునీకరణకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. జీహెచ్ఎం సీ, రాష్ట్ర ప్రభుత్వం జియాగూడ కామేలాను ఆధునీకరించటానికి ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే బడ్జెట్ కేటాయించి ఆధునికరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జీహెచ్ఎంసీ అధికారులను సీపీఎం నాయకులు జి . విఠల్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కమేల ఆటో యూనియన్ నాయకులు ఎం. రవీందర్ మల్లేశ్, శ్రీనివాస్ రమేశ్ పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ప్రేమ్‌నగర్‌లో రిషి విద్యానికేతన్ హైస్కూల్ వద్ద కచ్చామోరీ కుంగి పోయి మురుగు సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్న స్థానికుల ఫిర్యాదు మేరకు గురువారం ఆయన సమస్యను పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే కొత్త మ్యాన్ హోల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బస్తీ వాసులు ఉన్నారు.

– గోల్నాక, మార్చి 20

జియోగ్రాఫికల్ సర్వేకు సహకరించాలి : డీసీ

లావణ్య
డిప్యూటీ కమిషనర్

అబిడ్స్, మార్చి 20: జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపడుతున్న జియోగ్రాఫికల్ సర్వేకు ప్రజలు సహకరించాలని జీహెచ్ఎంసీ 14వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ దుబ్బాక లావణ్య కోరారు. సర్కిల్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. సర్వేయర్లు బస్తీలలోని ఇంటింటికీ వెళ్లి సర్వే చేపడతారని వారికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సర్వే కోసం ఏజెన్సీ ద్వారా స్టాఫ్‌ను రిక్రూట్ చేసినట్లు తెలిపారు. వారు నివాసాలకు వెళ్లి సర్వే చేయడంతో పాటు ఫొటోలు కూడా తీసుకుంటారని అన్నారు. ఈ సర్వేతో నగరంలో డిజిటల్ డోర్ నంబర్ వ్యవస్థను తీసుకువచ్చే అవకాశం ఉందని ఆమె వివరించారు. అంతేకాకుండా జీపీఎస్ ట్రాక్, సిటిజన్ సర్వీస్ వంటి మెరుగైన సౌకర్యాలు ప్రజలకు లభిస్తాయి అని పేర్కొన్నారు.

నాలా పనులను త్వరగా పూర్తిచేసేలా చర్యలు..

గోషామహల్ నాలా పైకప్పు నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ కమిషనర్ లావణ్య తెలిపారు. నాలా మొత్తం 460 మీటర్ల నిడివి ఉండగా అందులో ఇప్పటికే 120 మీటర్లు పూర్తి చేయడం జరిగిందని మిగిలిన పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలు, వ్యాపారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తామని అన్నారు.

గంజాయి తరలిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠా అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

జియాగూడ, మార్చి 20 : గంజాయి తరలిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాను పట్టుకొని వారి వద్ద నుంచి 7 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకేన్నారు. ఈ ఘటన అఫ్జల్‌గంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. టాస్క్ ఫోర్స్ అదనపు డిప్యూటీ కమిషనర్ అందె శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు దక్షిణ–తూర్పు జోన్ టాస్క్ ఫోర్స్ బృందంలోని ఇన్‌స్పెక్టర్ ఎస్. సైదాబాబు, అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. రవి తెలిపిన వివరాల ప్రకారం.. గౌలిగూడలోని శ్రీరాంఘర్ హనుమాన్ మందిర్ సమీపంలోని బస్ పార్కింగ్ స్థలంలో డ్రై గంజాయిని కలిగి ఉన్న ముగ్గురు అంతర్ రాష్ట్ర గంజాయి రవాణాదారులను అరెస్టు చేసి, రూ. 2,45,000 లక్షల విలువ చేసే 7 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. A1) బైజయతి తక్రీ అలియాస్ చాందిని టక్రి, (36) వృత్తి లేబర్, A2) శ్రీమతి గౌరీ ఝురా (35) వృత్తి లేబర్, A3) ధనర్జయ ఖిలా @ ధనుఖరా(22)లు ఒడిషాకు చెందిన గంజాయి రవాణా దారులను అరెస్టు చేసి వారినుంచి 7 కిలోల డ్రై గంజాయి, మూడు సెల్ ఫోన్లు , రూ. 7150 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్ఐలు శ్రీ పి. సాయిరాం, సౌత్–తూర్పు జోన్ టాస్క్ ఫోర్స్ బృందంలోని ఎస్కె. కవియుద్దీన్, ఎం. మధు, అఫ్జల్‌గంజ్ పీఎస్‌కు చెందిన ఎస్ఐ శ్రీ ఎన్. జగదీశ్, కమిషనర్ టాస్క్ ఫోర్స్, సౌత్–తూర్పు జోన్ బృందం పాల్గొన్నారు.

నేటి నుంచి పదోతరగతి పరీక్షలు

- అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలతో నిఘా
- ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అధికారుల వెల్లడి

చార్మినార్, మార్చి 20 : నేటి నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షల కోసం ఏర్పాట్లను పూర్తి చేశామని అధికారులు వెల్లడించారు. పాతబస్తీలోని చార్మినార్, బండ్ల గూడ, బహదూర్ పుర జోన్ పరిదిలో 22,714 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షలు నేటి నుంచి ఏప్రిల్ నెల 4వ తేదీ వరకు జరగనున్నయని తెలిపారు. 3 జోన్ల పరిధిలో 123 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షలు సజావుగా సాగేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

బహదూర్‌పుర జోన్ పరిధిలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, సప్లమెంటరీ విద్యార్థులు కలిసి 11,105 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన తెలియ జేశారు.

చార్మినార్ జోన్ పరిధిలో 3,527 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని జోన్ ఉప విద్యాశాఖాధికారి సుజాత తెలిపారు. వీరిలో 16 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 6 ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలు, 11 మైనార్టీ గురుకుల పాఠశాలలు, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో 2,495 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు.

బండ్లగూడ జోన్ పరిధిలో 14 ప్రభుత్వ, 8 గురుకుల పాఠ శాలలు, 108 ప్రైవేట్ ఉన్నత పాఠశాలకు చెందిన 8,082 మంది విద్యార్థులు ఉన్నట్లు బండ్లగూడ జోన్ ఉప విద్యాశాఖాధికారి ఆదిత్య వర్ధన్ వెల్లడించారు.

అంబర్‌పేట పరిధిలో..

అంబర్‌పేట, మార్చి 20 : పదోతరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని విద్యాశాఖ హిమాయత్‌నగర్ జోన్(అంబర్‌పేట, హిమాయత్‌నగర్ మండలాలు) ఉప విద్యాశాఖాధికారి ఆస్రా ఫాతిమా తెలిపారు. ఈ నెల 21వ తేదీ శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే పరీక్షల ఏర్పాట్లకు సంబంధించి గురువారం ఆమె నమస్తే తెలంగాణకు వివరాలు వెల్లడించారు. జోన్ పరిధిలో ఈసారి మొత్తం 4,892 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఇందులో ప్రభుత్వ పాఠశాలల నుంచి 528 మంది, ప్రైవేటు పాఠశాలల నుంచి 4,364 మంది పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. వీరి కోసం 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి సెంటర్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఉదయం 8.30 వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో తీసుకురావొద్దని తెలిపారు.

అక్బరుద్దీన్ ఓవైసీకి సన్మానం

ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీని సన్మానించిన సింహవాహిని మహంకాళి ఆలయ కమిటీ ప్రతినిధులు

అబిడ్స్ మార్చి 20: చారిత్రాత్మక లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయం అభివృద్ధి కొరకు ఇటీవల రాష్ట్ర శాసన సభలో మాట్లాడి ఆలయ పునర్నిర్మాణం కోసం రూ. 20 కోట్లు నిధులు కావాలని కోరడంతో ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుంచి ఇరవై రూ. కోట్లు విడుదల చేశారు. దీంతో ఇందుకు కృషి చేసిన చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీని గురువారం బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అక్బరుద్దీన్ ఓవైసీని పట్టు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా అక్బరుద్దీన్ మాట్లాడారు అసెంబ్లీ, రంజాన్ పండుగ తరువాత రాష్ట్ర మంత్రులు, ఆలయ కమిటీ వారితో సమావేశం ఏర్పాటు చేసి ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధికి ప్రణాళికను రూపొందించి ముందుకు పోదామని అన్నారు. అక్బరుద్దీన్‌ను కలిసి నవారిలో తాసీల్దార్ ఫర్హీన్ షేక్, ఆలయ కమిటీ చైర్మన్ సి.రాజేందర్ యాదవ్, మాజీ చైర్మన్లు పి.ఎస్.జగదీశ్, కె.విష్ణు గౌడ్, కె.వెంకటేశ్, సి.రాజ్ కుమార్ యాదవ్, సి.వెంకటేశ్, పోసాని విజయ్‌కుమార్, పి.వై. కైలాశ్, జె. లక్ష్మీనారాయణగౌడ్, ప్రధాన కార్యదర్శులు బి.మారుతీ యాదవ్, ఎ.చంద్రకుమార్, కన్వీనర్ జి. అరవింద్ కుమార్ గౌడ్, కోశాధికారి సతీశ్, కమిటీ ప్రతినిధులు ఎ. వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

దేశవ్యాప్తంగా జన గణనలో కుల గణన చేయాలి

మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ చిత్రంలో ఎంపీలు చామల కిరణ్ కుమార్‌రెడ్డి, మల్లు రవి

అబిడ్స్, మార్చి 20: దేశవ్యాప్తంగా జన గణనలో భాగంగా కుల గణన చేయాలని రాజ్యసభ సభ్యులు మందడి అనిల్ కుమార్ యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బీసీ బిల్లును స్వాగతిస్తూ ఆయన గురువారం పార్లమెంట్ హౌస్ వద్ద మీడియాలు పంచారు. అనంతరం ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డిలతో కలిసి అనీల్ కుమార్ యాదవ్ మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో కుల గణన చేసి జనాభా ప్రాతిపదికన బలహీన వర్గాలకు 42 శాతం వాటా ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. బలహీన వర్గాల సంక్షేమం, రాజ్యాధికారంలో సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకు కాంగ్రెస్ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, ఇందుకు బీసీ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించడమే నిదర్శనమని చెప్పారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించేందుకు కృషి చేస్తామని, అన్నీ పార్టీలు సహకరించాలని కోరారు. కాగా దేశవ్యాప్తంగా జన గణనలో భాగంగా కుల గణన చేయాలనీ బీజేపీ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు సూచించారు.

రాణి అవంతి బాయి వర్ధంతి

రాణి అవంతిబాయి విగ్రహానికి నివాళులర్పిస్తున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, ఆల పురుషోత్తంరావు

అబిడ్స్, మార్చి 20 : స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వారికి ఎదురొడ్డి పోరాడిన వీర నారి రాణి అవంతిబాయి అని గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. రాజా సింగ్ అన్నారు. గురువారం రాణి అవంతి బాయి వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివస్ ను పురస్కరించుకొని రాణి అవంతి బాయి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్య ప్రదేశ్‌లోని రామ్ ఘర్ లో జన్మించిన రాణి అవంతిబాయి చిన్న తనం నుంచే పోరాటాలపై మక్కువ చూపేదన్నారు. దేశంలో బ్రిటిష్ పాలకుల హింసపై రిగిపోతుండడంతో ఆమె బ్రిటిష్ వారికి ఎదురొడ్డి పోరాటం చేసిందన్నారు. నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆల పురుషోత్తం రావు, సోమ్రాజ్ సింగ్, ప్రవీణ్ కుమార్, గణేశ్‌యాదవ్, రవీందర్ సింగ్, జీతూ, నితిన్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు రూపొందించండి

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కావాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అధికారులను ఆదేశించారు. గురువారం టోలిచౌకి ఎమ్మెల్యే కార్యాలయంలో జీహెచ్ఎంసీ సర్కిల్ 13 ఇంజినీరింగ్ విభాగం అధికారులతో ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలను రూపొందించాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ నసీరుద్దీన్, ఈఈ వెంకట శేషయ్య, డీఈ, ఏఈ లు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 20

వ్యక్తి రిమాండ్

కాచిగూడ, మార్చి 20 : చాకుతో గాయపరిచిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ జ్యోత్స్న తెలిపిన ప్రకారం.. ఢిల్లీకి చెందిన అస్మాద్దీన్ కుమారుడు ఫర్కన్ తైసీ (22)కాచిగూడ అమృత్ ఆర్కేడ్ సమీపంలో నివాస ఉంటున్నాడు. అదే ప్రాంతానికి చెందిన అంజర్ హుస్సేన్ కుమారుడు పార్కన్ (21) బుధవారం రాత్రి అన్నం వండే గిన్నెల విషయంలో ఇద్దరు మధ్య గొడవ జరిగింది. దీంతో ఫర్కన్ తైసీ ఆవేశం ఆపుకోలేక తన దగ్గర ఉన్న చాకుతో ఫర్కన్ చాతిపై దాడి చేశాడు. ఫర్కన్ ఫిర్యాదుతో కాచిగూడ ఎస్ఐ నరేశ్ ఘటనా స్థలానికి చేరుకొని ఫర్కన్ ను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఫర్కన్ తైసీని గురువారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

కరడుగట్టిన రౌడీషీటర్ అరెస్ట్

చాంద్రాయణ గుట్ట, మార్చి 20 : పోలీసుల నుంచి ఎన్నో ఏండ్లుగా తప్పించుకు తిరుగుతున్న ఒక కరడు గట్టిన రౌడీ షీటర్ ను గురువారం చాంద్రాయణగుట్ట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాస రావు తెలిపిన వివరాల ప్రకారం.. చాంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్ కు చెందిన రౌడీషీటర్ ఇక్బాల్ బిన్ ఖలీఫా(54) కొన్ని సంవత్సరాలుగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. గురువారం తూర్పు, దక్షిణ మండల టాస్క్ ఫోర్స్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందడంతో భార్గస్ ప్రాంతంలో ఇక్బాల్ బిన్ ఖలీఫాను పట్టుకున్నారు. అనంతరం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

వేర్వేరు రైళ్లల్లో దొంగతనాలు

కాచిగూడ, మార్చి 20 : వెంకటాద్రి రైల్లో మహిళ మెడలోంచి గుర్తుతెలియని వ్యక్తులు పుస్తెలతాడు దొంగిలించారు. రైల్వే ఇన్స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన ప్రకారం.. సరూర్‌నగర్‌కు చెందిన శ్రీలత (46) వెంకటాద్రి రైల్లో కాచిగూడ వస్తుండగా రైలు స్లో కావడంతో దుండగులు కిటికీ పక్కన కూర్చున్న శ్రీలత మెడలోంచి 40 గ్రాముల మంగళసూత్రాన్ని తస్కరించారు. గురువారం శ్రీలత కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని కర్నూల్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్టు సీఐ తెలిపారు.

కాచిగూడ స్పెషల్ రైల్లో ..

నంద్యాలకు చెందిన తమిళమ్మా(65) కాచిగూడ వస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు ఆమె బ్యాగును దొంగిలించారు. అందులో 15 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని కర్నూల్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

ప్రమాదాలకు నిలయంగా మూడు రోడ్ల కూడలి

మ్యాన్‌హోల్ నిర్మించి తొలగించని మట్టి దిబ్బలు

అంబర్‌పేట, మార్చి 20 : అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తాకు సమీపంలోని లక్కీ కేఫ్ మూడు రోడ్ల కూడలి రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. శ్రీరమణ చౌరస్తా, అనంతరాంనగర్ కాలనీ నుంచి వచ్చే వాహనాలు, పాదచారులు ఈ కూడలి మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. ఇటీవల వరదనీటి కాలువ ఏర్పాటు కోసం జీహెచ్ఎంసీ సిబ్బంది ఈ కూడలిలో భారీ గోతులు తీసి పైప్‌లైన్ వేశారు. అయితే పైప్‌లైన్ పనులు పూర్తయిన తర్వాత గోతులను ఎగుడుదిగుడుగా పూడ్చిన కాంట్రాక్టర్ రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని తరలించలేదు. దీంతో కూడలి మీదుగా రాకపోకలు సాగించే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మట్టిలో అదుపుతప్పి వాహనాలు కిందపడుతూ గాయాలపాలవుతున్నారు. అదేవిధంగా నడుచుకుంటూ వెళ్లేవారు సైతం కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల అనంతరాంగర్‌లో నివాసముండే సీనియర్ జర్నలిస్ట్ బి.వి.శేఖర్ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ లక్కీ కేఫ్ కూడలిలో కిందపడటంతో ఆయన కాలు విరిగి దవాఖానలో చికిత్సపొందుతున్నారు. అదేవిధంగా పలువురు మహిళలు నడుచుకుంటూ వెళ్తూ కిందపడి గాయాలపాలయ్యారు. దీనికి తోడు ఈ కూడలిలో ఆటోల అక్రమ పార్కింగ్ వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారిందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. కూడలిలో పేరుకుపోయిన మట్టిని తరలించాలని, ఆటోల అక్రమ పార్కింగ్ నివారించాలని ఇటు జీహెచ్ఎంసీ, అటు ట్రాఫిక్ పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

పిల్లి శ్రీనివాసరావు మాటలను మున్నూరు కాపులు నమ్మవద్దు

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు, ప్రతినిధులు

కాచిగూడ, మార్చి 20: పిల్లి శ్రీనివాసరావు మున్నూరు కాపు మహాసభ అధ్యక్షునిగా తనకు తాను ప్రకటించుకుని తెలంగాణలోని మున్నూరు కాపులను తప్పుదోవ పట్టిస్తున్నారని అతని మాటలను నమ్మవద్దని తెలంగాణ రాష్ట్ర మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కాచిగూడలోని మహాసభ కార్యాలయంలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహా సభకు 100 సంవత్సరాల చరిత్ర ఉందని, దానికి ఒక బైలా ఉందని, ఆ బైలా ప్రకారం నియమించబడిన అడ్వకేట్ కమిషనర్ చేత ఎన్నికలు నిర్వహించిందని పేర్కొన్నారు. సందట్లో సడే మీయ లాగా పిల్లి శ్రీనివాసరావు తానే అధ్యక్షుడు చెప్పుకుంటూ మున్నూరు కాపులను తప్పుతో పట్టిస్తున్నారని ఆరోపించారు. మహాసభ పేరుతో పిల్లి శ్రీనివాసరావు రూ.200 మున్నూరు కాపుల నుంచి సభ్యత్వం తీసుకుంటున్నారని, ఆ సభ్యత్వం చల్లదని మున్నూరు కాపు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గంగం రవి, జితేందర్, కె. వినోద్ కుమార్, రమేశ్ కుమార్, జి.శ్రీకాంత్, కె. సురేశ్ బాబు, ఎ. రామారావు, కె. భాస్కర్, జి. సత్యనారాయణ, శ్రీనివాస్, పి. రవీందర్, కె. వేణుగోపాల్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి



బీఎన్ఆర్ గార్డెన్లో జరిగిన మహిళ దినోత్సవంలో కార్పొరేటర్లు సునీత, హేమ, శైలజ తదితరులు

సికింద్రాబాద్, మార్చి 20: సీతాఫల్‌మండి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం నామాలగుండులోని బీఎన్ఆర్ గార్డెన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ హేమ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది అని ..తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు అని అన్నారు. స్త్రీలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరో వైపు సంఘంలోనూ ఎన్నో రోల్స్ పోషిస్తుంది అని, మగవారికి సమానంగా టీచర్, ఇంజినీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుందని అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిలకలగూడ ట్రైనీ ఎస్సై కవిత, ఏఎస్సై సబిత, వాటర్ వర్క్స్ మేనేజర్ నవ్య, కుట్టివెల్లోడి మెడికల్ ఆఫీసర్ ప్రత్యూష, ప్రముఖ గాయకురాలు కౌసల్య, బౌద్ధనగర్, మెట్టుగూడ కార్పొరేటర్లు శైలజ, సునీత, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ఇఫ్తార్ విందులతో ప్రజలలో సోదర భావంపెంపొందుతుందని గోషామహల్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆశిశ్‌కుమార్ యాదవ్ అన్నారు. గోషామహల్ డివిజన్లో సల్మాన్, అనీఫ్ లు ఏర్